
# ఘట్కేసర్ లో బీటెక్ విద్యార్థి అదృశ్యం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఫిబ్రవరి. 14),జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బీటెక్ విద్యార్థి మిస్సింగ్ కేసు నమోదు అయింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా బచ్చన్నపేటకు చెందిన రాజేష్ (20) అరోరా కాలేజీలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.తన మిత్రులు ధనుష్,వేణులతో బాలాజీ నగర్ లో ఉంటున్నారు.ఈనెల 12న ఉదయం 9 గంటలకు తన తమ్ముడితో ఫోన్ మాట్లాడిన తర్వాత నుంచి ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా రాయగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి చక్ర తీర్థ స్నానం





జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –
భువనగిరి పట్టణంలోని శుక్రవారం రోజున రాయగిరి శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంక వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భాగంగా ఈరోజు విష్ణు పుష్కరిణిలో అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి కార్యక్రమంలో అబ్బా ఉపేందర్ గుప్తా. భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు.. చింతల కిష్టయ్య.. మాజీ ఎంపీటీసీ పాల్య హనుమంతు నాయక్.. మాజీ సర్పంచ్ కళ్లెం బాల నరసింహ.. దవూరి అనంతప్ప.. మేకల బాల నరసింహ యాదవ్ మాజీ కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్ మరియు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఇట్టి కార్యక్రమంలో దవూరి అనంతప గారు అనంతప్ప గారు స్వామివారి సేవలు అన్న ప్రసాదం చేసినారు. గుట్ట దేవస్థానం నుండి స్వామివార్లకు తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించినారు ఇట్టి కార్యక్రమంలో దేవాలయ సూపరిండెంట్ ధరావత్ రామారావు మనోహర్ పండితులు సామిత్రి వెంకటాచార్యులు రామాచార్యులు ఆకుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణలో పాల్గొన్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 14)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలోని భక్తాంజనేయ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో "రాజరాజేశ్వరి దేవి కళ్యాణం" సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీబీనగర్ మండల మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.రాజరాజేశ్వరి దేవి కళ్యాణం సందర్భంగా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,పంజాల జైహింద్ గౌడ్,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు పంజాల వెంకటేష్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు,వివిధ పార్టీల ప్రముఖులు, పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జైపూర్ మండల ప్రత్యేక అధికారిగా ఆర్డిఓ గూడూరి శ్రీనివాస రావు



జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 14:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల ప్రత్యేక అధికారిగా మంచిర్యాల ఆర్డిఓ గూడూరి శ్రీనివాస రావు నియమితులయ్యారు.ఈ మేరకు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు.ఈ సంధర్భంగా టిఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, అసోసియేటెడ్ అధ్యక్షుడు శ్రీపతి బాపూ రావు మర్యాద పూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# 2024 ఎస్సీ కుల గణన ప్రకారం మహావీర్ నేతకని కులస్తులను గ్రూపు4 లో చేర్చాలి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14
శుక్రవారం రోజున ఉట్నూర్ మండల కేంద్రంలో నేతకాని మహర్ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గె వెంకటేష్ మాట్లాడుతూ మా నేతకాని జాతిలో కొంతమంది నాయకులు వారి స్వప్రయోజనాల కోసం వేరువేరు జాతి కులాల నాయకుల కాళ్ల దగ్గర మా జాతిని పెట్టడం క్షమించరాని నేరం, మా జాతికి ఏ నాయకులు ఇప్పటివరకు చేసింది ఏమీ లేదు మమ్ములను అక్కున చేర్చుకున్న నాయకులు ఎవరూ లేరు, ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు 2011లో జరిగిన కులగలను ఆధారితంగా వర్గీకరణను ఏర్పాటు చేయడం సరైనది కాదు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2024 లో జరిగిన జన గణనను ఆధారితంగా ఎస్సీ 59 కులాల జనాభా ఎంత అనేది ప్రభుత్వం దగ్గర ఉంది కాబట్టి దాని ఆధారంగా ఎవరి కుల జనాభా నిష్పత్తి ప్రకారం వారికి సరైన వాటా ఇచ్చి వర్గీకరణను చట్టబద్ధత కల్పించి గ్రూప్ 1,2,3 తో పాటు మా నేతకాని మహర్ కులాలను అత్యంత వెనుకబడిన మాకు శమేం అక్తర్ రిపోర్ట్ ప్రకారం వాట మరియు ప్రత్యేక గ్రూపు 4 లో చేర్చి మా జనాభా 10 లక్షల పై చిలుకు ఉంటుంది కాబట్టి 4% మా నిష్పత్తి మాకు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడండి అని డిమాండ్ చేస్తున్నాం లేదా మా నేతకానీలను యస్ టీ లో చేర్చండి.
ఇప్పటి వరకు ఉప కులాలను పట్టించుకున్న నాయకులు లేరు అన్నది వాస్తవం మాకు ఎవరి కన్నీళ్లు అవసరం లేదు అడవిలో ఆటవికులు లాగా ఓటు వేసే యంత్రాల లాగా బతుకు లీడుస్తున్నాం. మాలో మైదానం లో నివసించే వారు రాజకీయ చతురతతో మమ్మల్ని వాడుకోవాలను కుంటే మేము వారితో కలిసి నడవడానికి సిద్ధంగా లేము అని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి గంగేష్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడీ కేశవరావు , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోదారి రమేష్ , నిర్మల్ జిల్లా నాయకులు బొడ్డు గంగన్న మాజీ సర్పంచులు జడ రాజేందర్ , దుర్గం మల్లేష్, దుర్గం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీ వాసులతో ఏ ఎస్ పి అవగాహన సదస్సు






జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14
బ్యూరో చీఫ్ ఉమ్మడిఖమ్మం జిల్లా
భద్రాచలం ఎ ఎస్ పి ఆధ్వర్యంలో వారి ఆఫీసు నందు అయ్యప్ప కాలనీ మరియు రెవెన్యూ కాలనీ పెద్దలను పిలిచి మరియు అక్కడ నివసించు మిగతా ప్రజలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది.
ఇట్టి సమావేశంలో భద్రాచలం ఎఎస్ పి శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించాలంటే మీరు కాలనీలలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా సిసి కెమెరాలు ప్రతి వీధి కార్నర్లల వద్ద ఏర్పాటు చేసుకొవాలి, అపరిచిత వ్యక్తులు కల్పించినట్లయితే పోలీసు వారికి సమాచారంఅందించాలి.దొంగతనాల నియంత్రణలో మీ అందరి సహాయ సహకారాలు అందించాలని అలాగే సైబర్ నేరముల గురించి మరియు గంజాయి ఇతరత్రా మారక ద్రవ్యాల గురించి ఇట్టి సమావేశంలో చర్చించడం జరిగింది.
ఈ సమావేశంలో ఎఎస్ పి శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ భద్రాచలం ఇన్స్పెక్టర్ బి .రమేష్ మరియు సిబ్బంది అయ్యప్ప కాలనీ వాసులు మరియు రెవెన్యూ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# స్పెషల్ ఆఫీసర్ పాలనలో కానరాని సిసి రోడ్లు

## సిసి రోడ్డు పని పూర్తి చేయడం లో విఫలమవుతున్న పంచాయతీ కార్యదర్శి.






జనసముద్రం న్యూస్,14 ఫిబ్రవరి
జమ్మికుంట (టౌన్)ప్రతినిధి:
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ఇల్లందకుంట (అపర భద్రాద్రి) మండలం "టేకుర్తి" గ్రామంలో సిసి రోడ్లకు మోక్షం లభించడం లేదని గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు, ఓటర్లు మొరపెట్టుకుంటున్నారు. "టేకుర్తి" గ్రామంలోని ఐదవ, ఆరవ వార్డు సమీపంలో గల పోచమ్మ టెంపుల్ నుండి ట్రాన్స్ ఫార్మర్ వరకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండుకుపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. టేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, స్పెషల్ ఆఫీసర్ దివ్య మేడం, ఇల్లందకుంట మండలం ఎంపిఓ, ఎంపీడీవో, తహసీల్దార్, జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఒ) తక్షణమే స్పందించి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.
టేకుర్తి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ పాలన కాలంలో నిర్వహించిన సభలు , తీర్మానాలు, క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు, ఓటర్లు తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యానికి కడుపు కోతకు గురైన ఆదివాసీ కుటుంబం.

## తల్లి కడుపు కోతకు కారణం అయినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.సిపిఎం డిమాండ్



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం బృందం.


ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 14
మంచిర్యాల జిల్లా మాత శిశు ఆసుపత్రికి ప్రసవం కోసం తేదిబీ12/2/2025 న వచ్చిన గావిడి సుమలత,భర్త తలండి రాజన్న మైలారాం గ్రామం.నెన్నల మండలం సకాలంలో వైద్యం అందించకపోవడం మూలంగా నిండు గర్భిణిగా ఉన్నతల్లికడుపులోనేశిశువు మరణించడం జరిగింది.
రెండు రోజులుగా బాధితురాలు,కుటుంబ సభ్యులు డాక్టర్లను వేడుకున్న కనికరం చూపించలేదు.చివరికి తేది:14/2/2025 ఉ:4 గం.ల (తెల్లవారు) సమీపంలో ఆపరేషన్ చేసి కడుపులో చనిపోయిన శిశువును తీసి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.
చనిపోయిన శిశువును పట్టుకొని కుటుంబ సభ్యులు ఇక్కడనే ఉంటే గొడవలు జరగడంతో పాటు తమ నిర్లక్ష్య దోరణి బయటపడి ఎక్కడ తమ ఉద్యోగాలు పోతాయోననే భయంతో మరణించిన శిశువును ఇతర కుటుంబ సభ్యులతో దహన సంస్కారణలకు ఇంటికి పంపించడం జరిగింది.తొలి కాన్పుతో బిడ్డ కోసం ఎంతో సంతోషంగా ఎదురు చూస్తున్న తల్లిదండ్రుల,
కుటుంబ సభ్యుల ఆనందం డాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా గాలిలొ కలిసిపోయింది.
సంఘటనకుబాధ్యులైనవారిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చెయ్యడం జరుగుతుంది.
ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,
దుంపల రంజిత్ కుమార్ సి పి ఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు,కామిల్లా జయరావ్ ఐ ఆర్ సి పినాయకులు.

# నిస్వార్థ సేవకులను ఎన్నుకోండి



జనసముద్రం జమ్మికుంట (టౌన్)న్యూస్
ప్రతినిధి: 14 ఫిబ్రవరి.
కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎన్నుకొనుటకై వారి వారి ఓటు హక్కును వినియోగించుకుంటూ.. నిస్వార్థంగా ఏలాంటి లావాపేక్ష లేకుండా ప్రజలకు సమాజానికి దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో లక్ష్యంతో ముందుకు వచ్చిన అభ్యర్థులకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.
మీ దృష్టి లో ఎవరు లేరు అని భావిస్తే నోట ద్వార మీ అభిప్రాయాన్ని తెలిపాలి. తద్వారా సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ సమాజ అభ్యున్నతికి ఓటు వేసిన వారు అవుతారని సామాజిక కార్యకర్త ఎం.శ్రీనివాస్ కుమార్ తెలిపారు.
వ్యాపారవేత్తలను, స్వార్థపరులను ఎన్నికల్లో ఎన్నుకో రాదని, నైపుణ్యం కలిగిన మేధావులను ఎన్నుకొని శాసనమండలికి పంపియ్యాలని కోరారు.

# అగ్నికి పూర్తిగా దగ్ధమైన మొక్కజొన్న పంట



మహబూబాబాద్ జిల్లా, జనసముద్రంన్యూస్
రిపోర్టర్ గంగారం ఫిబ్రవరి 14
గంగారం మండలం లోని మహదేవునిగూడెం గ్రామానికి చెందిన కుంజ నర్సయ్య కు చెందిన 1 ఎకరం మొక్క జొన్న పంట కు ఈ రోజు మధ్యాహ్నం 3 గం.ప్రాంతంలో ప్రమాదవశాత్తు అడవిలో పడ్డ మంటలు ఎరగడ వల్ల ఆరుగాలం కష్టపడి పండి చుకున్న చేనుకు మంటలు అంటుకొని ఎకరం ఎండి చేతికొచ్చిన మొక్క జొన్న పంట పూర్తిగా కాలిపోయినట్లు భాదిత రైతు కుంజ నర్సయ్య పాపక్కదంపతులు రోదిస్తూ తెలిపారు మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోయి దాదాపు లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్టు తెలిపారు పంట నష్టం జరిగిన తమను ప్రభుత్యం ఆదుకోవాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు.గంగారం మండలం లోచాలా సందర్భాలలో పంటలు.ఇండ్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అవుతున్నావని ఇప్పటికైనా ప్రభుత్యం స్పందించి గంగారం మండలం లో ఫైర్ స్టేషన్ ను మంజూరు చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.